


# గౌరవ కుటుంబాలు

రచన : డి. కృష్ణమోహన్

ప్రఖ్యాత విప్లవకవి సంఘసంస్కర్త శ్రీ విప్లవవాలరావు యిటీవల అకస్మాత్తుగా మేడమీద భాగంలో అద్దెకుంటున్న ఛోటా గుమాస్తా కనకరాజుతో నేస్తం కలిపాడు. ఇదివరకు అనగా సుమారు 3 నెలలనుంచి ఎంతో బెట్టుసరిగా, వుంటూవచ్చిన యీ 'ప్రజాకవి' "పతితస్త్రీ జనోద్ధారక రచయిత" యిత్యాది బిరుదాంకిత ప్రభువులు, చాలా మారిపోవడం చాలా ఆశ్చర్యం కలిగించింది బుల్లి గుమాస్తాకి.

"మనం యీ యింట్లో ప్రవేశించి మూడునెలలయినా యింత ఆప్యాయంగా పలకరించుకుని సరదాగా ఫ్రెండటం యిదే మొదటిసారి" వినయం ఉట్టిపడేట్లు అన్నాడు కనకరాజు.



"అఁ....దానికేం లెండి. స్నేహం కలుపుకుంటేనే ఏదయినా" చాలా పెద్దమనిషి తరహాగా సెలవిచ్చాడు విప్ల వాలరావు.

ఇక యిద్దరూ అనేక విషయాలు చర్చించుకున్నారు. సినిమాలు, రాజకీయాలు, వగైరా సమస్తం దొర్లిపోయాయి వారి సంభాషణలలో.

"మీకేం మేడమీదవున్నారు. కాని మాకు మహా న్యూసెన్సుగా వున్నదండి, యీ ప్రక్కభాగంలో వున్న ఎక్స్ట్రాతో" ఉపక్రమించాడు విప్లవాలరావు.

"అయినా అసలు మనవంటి డీసెంట్ ఫామిలీస్ వుండే చోట యిటువంటి మనుష్యులనుచేరనివ్వడానికి ఆ యింటి యజమాని ఎలా వొప్పాడో" విసుక్కున్నాడు కనక

రాజు. పొంగిపోయాడు, "విప్లవాల రావు దిగ్రేట్ రివల్యూషనరీ"

"మీరు నిజమైనమాట చెప్పారండి" వీపుమీద చరిచాడు విప్లవాల రావు.

"రోజూ వచ్చేవాళ్ళకి అంతు లేదు. అడ్డమైన వెధవలూ వస్తూ వుంటారు. గేటు ఎప్పుడూ తీసి వుంటుంది. వేళా పాళా లేకుండా ఎకఎకలు పకపకలు. ఎలాగయినా మనం కాస్త కలుగ జేసుకుని..." ననిగాడు కనకరాజు.

"బయటికి పంపించే మార్గం చూద్దామంటారా?" వుబలాటపడుతూ అన్నాడు విప్లవాలరావు.

"అంతే... అంతే" ఖంగుమని చెప్పాడుకనకరాజు. "తరువాతమీరు క్రింద భాగంలోకి రండి. మాకు ప్రక్కన వుంటారు" సలహా ఇచ్చాడు విప్లవాలరావు.

"ఓ....అలాగే పై భాగం లోకి కూడా మనవాళ్ళ నెవరయినా తీసుకొచ్చిపెడదాం" కనకరాజుఅన్నాడు.

"బెస్టవే! ముందు యీ పోరు వదిలించు కోవాలి." అని లోపలికి తొంగిచూస్తూ, "ఏయ్ రెండుకప్పులు కాఫీ పట్టుకురా" అని ఆర్డరిచ్చాడు. శ్రీమతి ఖసిముసి నవ్వులతో కాఫీ పట్టుకొచ్చింది. కనకరాజునుక్రొత్తగా మొదటిసారి దగ్గిరగా చూడటం వలన సిగ్గుతెరలు క్రమ్ముకున్నాయి.

* * *

పదిరోజులు గడిచాయి. ఎక్స్ట్రా నటీమణి మిస్. కాంతామణి ప్రవర్తనలో ఏ విధమైన మార్పురాకపోగా, వ్యవహారం శృతిమించిందని న్యాయమూర్తులగు శ్రీయుతులువిప్లవాలరావు, కనకరాజు, అభిప్రాయపడ్డారు. దృఢ నిశ్చయానికి వచ్చారు. కనకరాజు చెల్లెలు సునందకి, విప్లవాలరావు భార్య అన్నపూర్ణకి శ్రీమతి కాంతాదేవి అంటే తగని అభిమానం. ఎప్పుడూ యిద్దరూ వెళ్ళి ఆవిడతో క్యారమ్సో, చదరంగమో, పచ్చీసో ఆడుకుంటూ వుంటారు. అక్కడనుంచి రకరకాల పుస్తకాలు తెచ్చుకుని చదువుకుంటూ వుంటారు. తీరిక ఉన్నప్పుడల్లా సినిమాలు, షూటింగు, సెట్టింగులు, మొదలయిన వాటిని గురించి ఎన్నో విషయాలు తెలుసుకుంటూ వుంటారు.

"అలా అస్తమానం ఆ పోకిరి ముండతో కబుర్లేసుకోడం దేనికి?" కసిరాడు శ్రీ విప్లవాలరావు ఒకానొక అర్ధరాత్రి మనసు బాగుండక.

"చాల్లెండి. ఊరుకోండి. ఆవిడ ఎట్లాంటి దయితే మన కెందుకు?

మనతో ఒక్కనాడు దేన్నిగురించైనా పోట్లాడిందీ?"

బెరుకుగా సమాధాన మిచ్చింది. అన్నపూర్ణ.

కనకరాజు మాత్రం తక్కువ తిన్నాడా! అతనుసైతం విజృంభించాడు ఒకానొక మిట్ట మధ్యాహ్నం నిద్రపట్టక ఎండకి.

"ఏదోస్కూలు పుస్తకాలు చదువుకోక, ఎందుకలా అస్తమానం ఆ బోగం ముండ కొంపలో" విసుగ్గా అన్నాడు.

"ఇహ స్కూలు, కొంప, రెండేనా, యీ మెద్రాసు వొచ్చినా! బాగుందన్నయ్యా! పోనీ ఆ పల్లెటూరులోనే వుంచలేక పోయినావ్" కళ్ళనీళ్లెట్టుకుంది సునంద.

"వాడు చెప్పినట్లు వినరాదే. అయినా పెళ్ళీడు కొచ్చిన పిలవు గదా! అలా రౌడీముండలతో నేస్తమేంవిటి నీకు?" మంచంమీద విసురుకుంటూ పడుకొన్న తల్లి కామాక్షమ్మ అన్నది.

"రౌడీ ముండకావాల్సిందేయింకా నయం; ఎన్నడూ ఒక పంపుదగ్గర నీళ్ళకిగాని గేటుదగ్గిర కాని తగాదా పెట్టి ఎరుగదు. మనం పట్టుకున్నాక నాలుగు చుక్కలుంటే వొడిచి పట్టుకుంటుంది పాపం. గేటుదగ్గిరనుంచి

ఘనతవల్లనే అగ్రస్థానం



ప్రతీ షాపులోను దొరుకును

మనమేడ మెట్లవరకు క్రిందరెండు గుమ్మాలవరకు రకరకాల పూల మొక్కలూ పెంచింది."

"చాల్లేవూరుకో. అంత స్నేహం కావాలంటే అన్నపూర్ణగారి దగ్గిర కూర్చోకూడదూ" కోప్పడ్డాడు కనకరాజు. ఇక సమాధానం చెప్పలేక పోయింది సునంద.

మరో నెల్లాళ్ళు గడిచాయి. పెద్దల ఆజ్ఞలు పాలించి కాంతాదేవితో తరుచుసంభాషణలు జరపడం మానేశారిద్దరు. ఒకరింట్లో ఒకరు వంతుల చొప్పున కూర్చుని కబుర్లు మాత్రం చెప్పుకోడం మొదలెట్టారు. కనకరాజు అమాయక బ్రహ్మచారి అయి

నందువలన - భార్య అరేళ్ళనుంచి కాపురం చేస్తున్నందున, ఒకబిడ్డ తల్లికూడా అయినందున, ఫరవాలే దనుకుని సంతృప్తితో యీ స్నేహానికి అనుమతించాడు విప్లవాలరావు. అన్న పూర్ణ యింట్లో కొచ్చి తనతో కూడా ఏవేవో కబుర్లకు దిగడం కనకరాజుకి ఆనందం కలిగించింది. అన్నపూర్ణ ఎక్కడికయినా బజారు కెళ్ళినపుడు సునంద యింట్లోకి రావడం తటస్థిస్తే విప్లవాలరావుకి ఏవేవో కోర్కెలురేకె త్తు తుండేవి

* * *

"ఔట్‌డోర్ షూటింగ్ కెళ్ళాలి. నన్నుకూడా ప్రొడ్యూసరు రమ్మ న్నాడు." వుత్సాహంగా చెప్పాడు విప్లవాలరావు.

"సరేవెళ్లండి. ఏ ముందిభాగ్యం" బట్టలు సర్దింది, అన్నపూర్ణ.

"మళ్ళీ నాలుగైదురోజుల్లో వచ్చే స్తాను"

"కాకపోతే నెలరోజులుండండి" నవ్వింది. సాగనంపింది. అరగంటలో సునంద స్కూలు కెళ్ళింది. కొంచెం సేపట్లో ఆలయంలో హరికథ వినేం దుకు బయలు దేరింది కామాక్షమ్మ. అన్నపూర్ణ పిల్లాడిని పడుకోబెట్టి పైకి పరుగెత్తింది... తలుపులు మూసు కున్నాయి.

వారం రోజులు గడిచాయి. విప్ల వాలరావు ఒకరాత్రివేళ తిరిగొచ్చాడు గది తలుపు గడియ పెట్టి వున్నది. దీపం సన్నగా వెలుగుతోంది. గాజుల గలగలలు వినిపించాయి. సిగరెట్టు పొగ కిటికీగుండా వస్తోంది... విప్ల వాలరావుకి వణకుపుట్టింది. చెమట్లు పోశాయి దేహమంతా, దడదడలా డింది గుండె. సహనం కంటెమార్గం లేదనుకున్నాడు. ఆవేశం అణచు కున్నాడు.... చెట్టుచాటున దాగాడు కాంతాదేవికోసం వచ్చిన వెధవఅయి వుంటాడు! అబ్బ! ఎంతదారుణం! ఎవడో కనిపెట్టి రైలు పట్టాలు దాట గానే హత్యచేసెయ్యా... అమ్మో హత్యే...కాదు...వాడు పట్టాలు దాటే సమయానికి ఎలెక్ట్రిక్ రైలు వాడిమీదనుంచి రుయ్‌మని పోవా లని కోరుకున్నాడు...కాని... కాని ...ఆ వెధవ...మరోపది నిమిషా లకి చడీచప్పుడు లేకుండా బయట కొచ్చి దిక్కులుచూసి గబగబా మెట్లె క్కాడు...ఆ వెధవ ఎవడో విప్లవాల రావుకి అర్ధమైంది మెట్లమీదనుంచి అమాంతం తోసేస్తే చచ్చిపోతాడను కున్నాడు... కాని సునంద. తియ్యని ఘడియలు అదరాబాదరా రుచి చూపించిన సునంద గుర్తుకొచ్చింది.

* * *

"నేను రేపే యిల్లుఖాళీ చేస్తున్నాను" విప్లవాలరావు 10 రోజుల యాక ఒక సాయంత్రం కనకరాజుతో అన్నాడు ఆదోలా ముఖం పెట్టి.

"నేనూ అదే ఆలోచిస్తున్నాను. మా చెల్లెలు ఆస్పత్రిలో వున్నది. కొంచెం దగ్గిరగా యిల్లుకోసం చూస్తున్నాను"

"ఆస్పత్రీ! ఏం!" ఖాంగారుగా అడిగాడు. ఉలిక్కి పడ్డాడు కనకరాజు.

"అఁ....మరేం...లేదు.. ఎబ్బే! ఏదో కడుపులో నెప్పి అంటేనూ, యీ మధ్య మరీ ఎక్కువయితే ఐదురోజుల క్రితం చేర్పించాను." సంబాళించుకుంటూ అన్నాడు. కనకరాజు.

సునంద ఆస్పత్రిలో ఎందుకు చేరిందో అన్నపూర్ణ చెప్పింది.

'పాపం! పెళ్ళీడు పిల్ల! ఏ రాక్షసుడు నాశనం చేశాడో ఆ పిల్ల జీవితాన్ని.'' శాపనార్థాలు పెట్టింది అన్నపూర్ణ. గుండె గభిల్లుమంది విప్లవాలరావుకి.

"అయినా పెళ్ళయి పదేసేళ్ళు కాపరాలు చేసిన వాళ్ళకే మతులు చలిస్తూవుంటే పాపం పెళ్ళేకాకుండా యవ్వనంతో మిసమిసలాడుతున్న ఆ పిల్లకెలా వుంటుంది మనస్సు" ఈ మాట వినగానే దడుచుకుంది అన్నపూర్ణ.

ఉభయులు ఖాళీచేశారు. కాంతాదేవి మాత్రం యథాప్రకారం తన భాగంలోనే వుంటోంది. "గౌరవ కుటుంబాలు" అక్కడ చేరడానికి భయపడుతున్నాయి.

★


నపుంసక తైలం:—అంగము చిన్నదై, నరముల బలహీనత కలిగి సంభోగ సౌఖ్య మనుభవించ లేనివారికి తిరిగి యథాప్రకారం అగుటకు గ్యారంటీ 1 సీసా రు. 10 లు వి. పి. 1-4-0 లు. ఇందులో స్పెషల్ రకం తైలం నేపాళ దేశపు కస్తూరీ, అంబరు హేమం కలియుటచేత బాల్యము నందు ముష్టిమైథున దోషమును పోగొట్టుటలో 40 సం॥ జగత్ప్రఖ్యాతి చెందినది. ఉద్దీపన శక్తినశించి స్త్రీనిచూచి లోలోన కృశించు హతాసుల పాలిట సంజీవి.

సీసా 1 కి రూ. 25-0-0 లు వి. పి. రూ. 1-8-0

కావలసిన వారు ఎడ్వాన్సు పంపేది—

డా. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాద్ 2.